ANN తెలుగు

Follow: @ANNTELUGU

18-06-2026

మహా పత్రిక

గురువారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 167 పేజీలు-08 వెల-రూ.1

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

వ్యూస్ లో ఏఎన్ఎన్ రికార్డు 24గంటల్లో.. 15 మిలియన్లు

హైదరాబాద్, మహా : ఏఎన్ఎన్ డిజిటల్ ప్లాట్ ఫామ్స్ వ్యూస్ లో దుమ్మురేపుతున్నాయి. 24గంటల్లో 15 మిలియన్లకు పైగా వ్యూస్ తో ఏఎన్ఎన్ దూసుకుపోతోంది. తెలుగురాష్ట్రాల్లో వీక్షకుల ఆదరణతో ఏఎన్ఎన్ కు తిరుగులేదని మరోసారి చాటింది. ఏఎన్ఎన్ తెలుగు ప్రధాన ఛానల్ తో పాటు ఒరిజినల్స్, ఇన్ స్టా, ఫేసుబుక్ ఇలా అన్ని ప్లాట్ ఫామ్స్ లో ఏఎన్ఎన్ తెలుగుప్రజల ఆదరణతో 24గంటల్లో కోటిన్నరకు పైగా వ్యూస్ సాధించి.. ప్రజల నమ్మకాన్ని గెలవడంలో మరోసారి ఛాంపియన్ గా నిలిచింది. ఏఎన్ఎన్ డిజిటల్ నెట్ వర్క్ లో తిరుగులేని సత్తా చాటింది. ఈ నేపథ్యంలో సంస్థ కార్యాలయంలో కేక్ కట్ చేసిన సీఈవో కంది రామచంద్రా రెడ్డి ఉద్యోగుల సంతోషంలో పాలు పంచుకున్నారు. కోటిన్నర మంది ఒకేరోజు వీక్షించడం ఏఎన్ఎన్ సంస్థపై ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శనమని, నిజమే ఇజంగా అందరూ పనిచేసి సంస్థను మరింత పటిష్టపరచాలన్నారు.

టాప్ న్యూస్

అనితకు మేకప్ మీద ఉన్న ప్రేమ మనుషుల ప్రాణాల మీద లేదు

యాంకర్ శ్యామల ఫైర్

03

సాయికృష్ణ లాకప్ డెత్ పై పవన్ ఆగ్రహం

విచారణకు చంద్రబాబు ఆదేశం

02

గుడివాడ అమర్నాథ్ అరెస్టుకు రంగం సిద్ధం

అనిత మేకప్ పై వ్యాఖ్యలు.. రాష్ట్రవ్యాప్తంగా కేసులు

03

తెలంగాణ పబ్లిక్ స్కూల్

రేవంత్ మార్క్ విద్యా విప్లవం

ప్రభుత్వ బడికి 'నో అడ్మిషన్' బోర్డు .. చరిత్రలోనే తొలిసారి

ఆరుట్లలో నవశకానికి సీఎం శ్రీకారం

తరగతి గదిలోనే విద్యార్థుల భవిష్యత్తు ఉందన్న సీఎం

రంగారెడ్డిజిల్లా ప్రతినిధి (ఇబ్రహీంపట్నం), మహా : ప్రభుత్వ పాఠశాలలు అంటే కేవలం అనాథలు, ఆర్థికంగా చితికిపోయిన వారు మాత్రమే చదువుకునేవారన్న అపోహలను సంపూర్ణంగా చెరిపేస్తూ.. మట్టిలో మాణిక్యాలను వెలికితీయాలన్న దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంస్కరణలకు పదును పెట్టింది. అద్దాల మేడలు, రంగుల గోడలు అభివృద్ధికి సూచికలు కావని, తరగతి గదుల్లోనే తెలంగాణ భవిష్యత్తు ఉందన్న మహోన్నత లక్ష్యంతో రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన 'తెలంగాణ పబ్లిక్ స్కూల్'ను రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి అట్టహాసంగా ప్రారంభించారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోని విధంగా, ప్రపంచ స్థాయి ప్రమాణాలు, అత్యాధునిక వసతులతో రూపుదిద్దుకున్న ఈ ఆదర్శ పాఠశాలను రాష్ట్రంలోని ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న 27 లక్షల మంది విద్యార్థులకు ఆయన అంకితం చేశారు. ఇదే వేదికపై నుంచి విద్యార్థులకు ఉదయం పూట పౌష్టికాహారం అందించే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన 'బ్రేక్ ఫాస్ట్ (అల్పాహారం)' పథకానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, విధ్వంసమైన తెలంగాణ విద్యా విధానాన్ని వికాసం వైపు నడిపించే బృహత్తర కార్యానికి ఆరుట్ల పాఠశాల ఒక రోల్ మోడల్ గా, దిక్సూచిగా నిలుస్తుందని ఉద్ఘాటించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని డిజిటల్ క్లాస్‌రూమ్‌లు, ల్యాబ్‌లు, లైబ్రరీ, అత్యాధునిక కిచెన్, డైనింగ్ హాల్‌ను సీఎం స్వయంగా పరిశీలించారు. మిగతా 2వ పేజీలో

మితిమీరిన శ్రీకారం ఆగడాలు!

వ్యవసాయ భూముల్లో అక్రమ లే అవుట్లు !

"'ఆయుష్మాన్‌భవ్', 'ఐకానిక్ హౌసింగ్' ఫార్మ్ ల్యాండ్స్ పేర్లతో అక్రమ వెంచర్లు !

నాలా కన్వర్షన్, డిటిసిపి అనుమతులు లేకుండా జోరుగా అమ్మకాలు!

గజాల్లో అమ్మకం గుంటల్లో రిజిస్ట్రేషన్లు!

ప్రభుత్వ ఆదాయానికి బారీ గండి!

పంచాయత్ రాజ్ యాక్ట్ ని తుంగలో తొక్కిన తహసీల్దార్లు !

అక్రమ వెంచర్లకు వరంగా మారిన డీపీఓ మౌనం!"

జిల్లా కలెక్టర్ స్పందిస్తేనే అక్రమాలకు అడ్డుకట్ట!

02

అమాయక రైతుల నోళ్లు కొట్టి తక్కువ ధరకే భూములు గుంజుకోవడం.. నిబంధనలన్నింటినీ తుంగలో తొక్కి అదే భూమిని సామాన్యులకు అంటగట్టి కోట్ల రూపాయలకు అమ్ముకోవడం! నారాయణ్‌ఖేడ్ రెవెన్యూ డివిజన్ పరిధిలో 'శ్రీకారం రియల్ ఎస్టేట్' సంస్థ సాగిస్తున్న అడ్డగోలు దోపిడీ పై బహిరంగ విమర్శలు వ్యక్త మవుతుండగా: చెమటోడ్చిన అన్నదాతల అవసరాలను ఆసరాగా చేసుకుని, ఎకరం కేవలం రూ. 5 లక్షల అరకొర ధరకే చేజిక్కించుకున్న ఈ రియల్ కేటుగాళ్లు.. చట్టాన్ని, ప్రభుత్వ నిబంధనలను గాలికొదిలేసి ఫార్మ్‌లాండ్ ముసుగులో ఆ వ్యవసాయ భూమిని గుంటల లెక్కన విభజించి, ఒక్కో గుంట (121 గజాలు) ప్లాట్‌ను భారీ ధరలకు విక్రయిస్తూ.. ఎకరాన్ని ఏకంగా రూ. 60 లక్షల చొప్పున విక్రయిస్తూ అక్రమ వసూళ్లకు తెరలేపారు. కనీసం హెచ్ఎండీఏ, డీటీసీపీ అనుమతుల ఆనవాళ్లు కూడా లేని 'ఆయుష్మాన్‌భవ్', 'ఐకానిక్ హౌసింగ్' వెంచర్ల పేరిట ఇంతటి నయవంచన సాగుతున్నా.. క్షేత్రస్థాయి పరిశీలన చేయాల్సిన రెవెన్యూ అధికారులు మౌనం వహించడం వెనుక పెద్ద ఎత్తున 'మామూళ్ల' మతలబు ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

హనుమకొండలో పర్యటించిన పవన్ కళ్యాణ్

- సీఎం రేవంత్ రెడ్డికి థ్యాంక్స్ చెప్పిన ఏపీ డిప్యూటీ సీఎం
- సోషల్ మీడియాలో సుదీర్ఘ పోస్ట్ చేసిన జనసేనాని

03



టీజీ టీ20 టోర్నమెంట్‌పై వివాదం

02

- హీరో విజయ్ దేవరకొండకు లీగల్ నోటీసులు
- భట్టి, జూపల్లి కొడుకులకు టోర్నమెంట్‌తో ఏం సంబంధం?

మోదీపై ట్రంప్ ప్రశంసల జల్లు

- ఫ్రాన్స్ జీ-7 సదస్సులో అనూహ్య పరిణామాలు
- ఆయనెంతో ప్రశాంతం.. నేను అలా కాదు.

03

ఒప్పందం నచ్చకపోతే మళ్లీ బాంబులేస్తాం

- ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్

హైడ్రా చట్టానికి అతీతం కాదు

- ప్రైవేటు ఆస్తిలోకి ఎలీ వెళ్తారంటూ కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు సీరియస్
- చట్ట పరిధిని దాటి వ్యవహరించే హక్కు హైడ్రాకు లేదని స్పష్టం

03

సీఎం రేవంత్ చెప్పేవన్నీ అబద్ధాలే

- కిషన్ రెడ్డి, కేంద్ర ప్రభుత్వంపై కావాలని నిందలు
- సీఎం లేఖపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ధ్వజం
- కేంద్ర మంత్రులు, ప్రధానిని రేవంత్ కలిసినప్పుడల్లా కిషన్ రెడ్డికి చెప్పారా
- వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే కేంద్రంపైనా, కిషన్ రెడ్డిపైనా ఆరోపణలు

02